క్లుప్తంగా

పాలిథిన్‌తో పర్యావరణానికి ముప్పు
మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు



రేపల్లె: పాలిథిన్‌తో పర్యావరణానికి ముప్పు తప్పదని మున్సిపల్ కమిషన్ కాకర్ల సాంబశివరావు హెచ్చరించారు. స్వచ్ఛతా హీ సేవ-స్వచ్ఛ ఉత్సవ్- 2025 కార్యక్రమంలో భాగంగా పట్టణంలో పలు దుకాణాల యజమానులకు బుధవారం పాలిథిన్ వలన కలిగే దుష్ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. పాలిథిన్ భూమిలో కలిసిపోవటానికి అనేక సంవత్సరాల సమయం తీసుకుంటుందన్నారు. దీంతో వాతావరణంలో వేడిమి పెరిగి ఓజోన్ పొర దెబ్బతినేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. 120 మైక్రాన్‌ల కంటే తక్కువ ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌లు వినియోగంతో ఈ సమస్య మరింత జఠిలంగా మారిందన్నారు. ప్రతి ఒక్కరూ పాలిథిన్ బదులు ప్రత్యామ్నాయ వస్తువులు వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆకురాతి రామచంద్రరావు పాల్గొన్నారు.

అర్హులందరికీ వాహనమిత్ర మంజూరు చేయాలి
సీఐటీయూ నాయకుడు మణిలాల్

చెరుకుపల్లి: డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన ట్రాన్స్‌పోర్టు ఆటో డ్రైవర్లందరికీ వాహన మిత్రను అందజేయాలని సీఐటీయూ జిల్లా ట్రెజరర్ సీహెచ్ మణిలాల్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్ ఆటో డ్రైవర్లకు యూనియన్ అధ్యక్షుడు వేము విజయ రాజకుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆటో డ్రైవర్లు రాము, మొహిద్దీన్, దుర్గారావు, కోటిరెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి
రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్



కొల్లూరు: కృష్ణా నది వరదల కారణంగా పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సీపీఐ రాష్ట్ర రైతు సంఘ ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలో వరదల కారణంగా దెబ్బతిన్న వాణిజ్య పంటలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మండలంలోని పెదలంక, చింతర్లంక, పెసర్లంక ప్రాంతాలలో పర్యటించి రైతుల నుంచి నష్ట సమాచారాన్ని సేకరించారు. ఆయన మాట్లాడుతూ కొల్లూరు, భట్టిప్రోలు, రేపల్లె మండలాల పరిధిలో సాగు చేసిన పసుపు, అరటి, కంద, తమలపాకు ఇతర వాణిజ్య పంటలు వరద తాకిడికి గురై ఎందుకూ పనికిరాకుండా పోవడంతో రైతులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారన్నారు. ఆయన వెంట పసుపు రైతు సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, రైతు సంఘం నాయకులు జవ్వాది సాంబశివరావు, వంగర శ్రీనివాసరావు, గొట్టుముక్కల బాలాజీ పాల్గొన్నారు.

పెనుమర్రులో పొలం పిలుస్తోంది



పెనుమర్రు(కోడిపర్రు): వరి పొలాల్లో తెగుళ్లపై రైతులు అప్రమత్తంగా ఉండాలి మండల వ్యవసాయాధికారి కె.ప్రేమ్ సాగర్ తెలిపారు. వేమూరు మండలంలోని పెనుమర్రు, కోడిపర్రు గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధ వారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం జీఎస్టీ తగ్గుదల గురించి ప్రజలకు వివరించారు.



చింతాయపాలెంలో మహాదుర్గ అలంకరణ



ఆదిశేష యోగశక్తి పీఠంలో అమ్మవారు



పెద్దింటమ్మ ఆలయంలో దుర్గాదేవి అలంకరణ



ఇసుకపల్లిలో మహిషాసురమర్దినిగా..



పేటేరులో మహిషాసుర మర్దినిగా దర్శనం



మహాకాళి దేవి అలంకరణలో..



నగరం సంత బజార్‌లో మహిసాసుర మర్దినిగా..



ముత్తాయపాలెంలో మహిషాసురమర్దినిగా..



రాజీవ్‌గాంధీ కాలనీలో మహిషాసుర మర్దినిగా..



కొల్లూరు మండలం కోటిపల్లిలో..



పిన్నిబోయినవారిపాలెంలో అమ్మవారికి పడిపూజ చేస్తున్న దీక్షాపరులు, భక్తులు



చావలి వాలేశ్వర స్వామి దేవస్థానంలో..



చినపరిమిలో కాళికా దేవి అలంకారం



వలివేరులో స్వయంభుశేశ్వర స్వామి అలంకరణ..

జయజయహే మహిషాసురమర్దిని...

రేపల్లె: పట్టణంలోని గ్రామదేవత బూరుగులమ్మ అమ్మవారు, ఇసుకపల్లి చెన్నమల్లేశ్వరస్వామి ఆలయంలో భ్రమరాంబ, రామలింగేశ్వరస్వామి ఆలయంలో పార్వతీ అమ్మవారు, పేటేరులోని గుండెపాటిమ్మ భక్తులకు మహిషాసుర మర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు.

నగరంలో..

నగరం: కనకదుర్గమ్మ అమ్మవారు మహిసాసుర మర్దిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మండలంలోని ఈదుపల్లి, మీసాలవారిపాలెం, కొలగానివారిపాలెం, గూడపాటివారిపాలెం, నగరం గ్రామాలలో ఏర్పాటు చేసిన కనకదుర్గమ్మ అమ్మవారి విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు జరిపారు.

బాపట్లటౌన్: మండలంలోని జిల్లెళ్లమూడిలోని అనసూయదేవి(జిల్లెళ్ళమూడి) అమ్మవారు బుధవారం మహాకాళిదేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. పట్టణంలోని రాజీవ్ గాంధీ కాలనీలో అమ్మవారు మహిషాసురమర్దిని అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ముత్తాయపాలెంలో ప్రసన్నదుర్గాభవానీ మాతా అమ్మవారు మహిషాసురమర్దినిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. మండలంలోని పడమర పిన్నిబోయినవారిపాలెంలో పడిపూజ మహోత్సవాన్ని నిర్వహించారు.

చావలి(వేమూరు): గ్రామంలోని వాలేశ్వర స్వామి దేవస్థానంలో దసరా మహోత్సవాల్లో భాగంగా బుధవారం అమ్మవారిని మహిషాసుర మర్దిని అలంకారం చేశారు. చుండూరు మండలంలోని చినపరిమిలో రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో పార్వతీ దేవిని కాళికా దేవి అలంకారం చేశారు. యడ్లపల్లిలో సొసైటీ సెంటరు, వలివేరులో లలితా సమేత స్వయంభుశేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారిని మహిషాసుర మర్దిని అలంకరణ చేశారు.

కర్లపాలెం: బోలాయపాలెం, యాజలి, బుద్దాం, నందాయపాలెం, కర్లపాలెం, చింతాయపాలెం, పెదగొల్లపాలెం, సమ్మెటవారిపాలెం, నల్లమోతువారిపాలెం గ్రామాలలో దేవీ శరన్నవరాత్రుల వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఎంపీ రాజుపాలెంలోని అమ్మవారి మండపం వద్ద భక్తులకు అన్నదానం చేశారు.

కొల్లూరు: మండలంలోని దోనేపూడి శివారు కోటిపల్లి సోమశేఖరాలయంలో అమ్మవారు మహిషాసుర మర్దిని అలంకారంలో దర్శనమిచ్చారు. కొల్లూరు పార్వతీ ఆలయంలో మహాగౌరి దేవి. ఈసందర్భంగా ఆయల ప్రాంగణంలో మచిలీపట్నానికి చెందిన శ్రీవిజయ వాణి సంగీత కళాశాలకు చెందిన మొదలి చంద్రశేఖర్, మండా ఉమాశ్రీ దేవి, పిల్లుట్ల విజయలక్ష్మి నిర్వహించిన సంగీత కచ్చేరి భక్తులను ఆకట్టుకుంది.

కరకట్ట బలోపేతంపై శ్రద్ధ పెట్టాలి
రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్



అధికారులకు సూచనలిస్తున్న జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, పక్కన మంత్రి సత్యప్రసాద్

కొల్లూరు: కృష్ణా నది వరదల దృష్ట్యా కరకట్టలను బలోపేతంపై శ్రద్ధ పెట్టాలని రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ కోరారు. బుధవారం కొల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో కలెక్టర్ వినోద్‌కుమార్, ఎస్పీ ఉమామహేశ్వర్, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబులతో కలసి వరద సహాయక చర్యలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మట్లాడుతూ, జిల్లాలో 67 కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉన్న కృష్ణా కుడి కరకట్ట పలు ప్రాంతాలలో బలహీనంగా ఉండటంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారని చెప్పారు. రైతులు అనధికారికంగా ఏర్పాటు చేసిన నీటి పైప్ లైన్ల కారణంగా కోతలకు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రాజకీయంగా కరకట్టకు ఏర్పాటు చేసిన పైప్ లైన్ల విషయలో తాము ఎటువంటి చర్యలు తీసుకోలేకపోయినట్లు చెప్పారు. పైప్ లైన్లను తొలగించి కట్టను పటిష్ఠ పరచాలని అధికారులను ఆదేశించారు. రైతులకు వాటిల్లిన నష్టం వివరాలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి రైతులకు మేలు చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ మాట్లాడుతూ, వరదలు తగ్గుముఖం పట్టిన వెంటనే అధికారులు గ్రామాలలో అంటువ్యాధులు ప్రబలకుండా తగిన పారిశుద్ధ్య పనులు నిర్వహించాలన్నారు. పునరావాస కేంద్రాలలో ఉన్న గర్భిణులకు ఎటువంటి అసౌకర్యం వాటిల్లకుండా వైద్య, ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు మాట్లాడారు. అనంతరం మంత్రి అనగాని, ఎమ్మెల్యే ఆనందబాబు దోనేపూడి సమీపంలో వరదకు ముంపునకు గురైన వాణిజ్య పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో డీపీఓ ప్రభాకర్, డీఎంహెచ్ ఓ విజయమ్మ, సివిల్ సప్లయిఅధికారి అమీర్ బాషా, శాఖ జేడీ శ్రీనివాస్ నాయక్, రేపల్లె ఆర్డీఓ రామలక్ష్మి, తహశీల్దార్ బి. వెంకటేశ్వర్లు, ఆర్‌సీ ఏఈలు నాగేశ్వర నాయక్, విజయరాజు తదితర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కూటమి దాడులను డిజిటల్ బుక్‌లో నమోదు చేయాలి
వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మల్లేశ్వరరావు



క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

కొల్లూరు: వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అణచివేత ధోరణిని ఎదుర్కొనేందుకు వైఎస్సార్ సీపీ శ్రేణుల శ్రేయస్సు కోసం పార్టీ అధిష్టానం కట్టుబడి ఉందని ఆ పార్టీ మండల కన్వీనర్ సుగ్గున మల్లేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక పోలీసు స్టేషన్ సమీపంలోని దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద వైఎస్సార్ సీపీ రూపొందించిన డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ పోస్టర్లను బుధవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్యాయానికి గురవుతున్న కార్యకర్తలు పార్టీ అందుబాటులోకి తీసుకువచ్చిన డిజిటల్ బుక్ యాప్‌ను వినియోగించి అధిష్టానానికి ఫిర్యాదు చేయవచ్చునని అన్నారు. తొలుత దివంగత సీఎం వైఎస్సార్ విగ్రహానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేచి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు చొప్పర సుబ్బారావు, ఎంపీటీసీ సభ్యురాలు బుల్లా నవరత్నం, నాయకులు నాదెళ్ల కోటేశ్వరరావు, బాణాల మల్లయ్య, మంచాల సుధీర్, దున్నా వెంకయ్య, పిల్లి బుజ్జి, దున్నా దావీదు, చాట్రగడ్డ సుబ్బారావు, చల్లంచర్ల కనకదుర్గ, గరిక రమేష్, సుధారాణి, దేవదాసు, నలుకుర్తి నాంచారయ్య, చొప్పర సత్యనారాయణ, నిమ్మగడ్డ వెంకటస్వామి, చొప్పర బాలసుందరరావు, కొల్లి ప్రసాద్, పిల్లి దయాసాగర్, దున్నా మాణిక్యరావు పాల్గొన్నారు.

ముంపు బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి
సీపీఎం బృందం డిమాండ్



కొత్తగూడెంలో ముంపు వాసుల సమస్యలు తెలుసుకుంటున్న సీపీఎం బృందం

కొల్లూరు: వరద ముంపు వాసులను ఆదుకొనే విషయంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని సీపీఎం బృందం డిమాండ్ చేసింది. వరద ప్రభావిత కొత్త గూడెం, గుంటూరు గూడెం, జువ్వలపాలెం ప్రాంతాలలో బుధవారం పర్యటించి ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది కృష్ణా నదికి సంభవిస్తున్న వరదల కారణంగా పంట నష్టం ఏర్పడి రైతులు, కౌలు రైతులు తీవ్ర నష్టాలకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వరదల కారణంగా ముంపు బారిన పడిన గ్రామాలలో పనులు కొరత ఏర్పడనుండటంతో మూడు నెలల పాటు ప్రభుత్వం ఉచితంగా నిత్యావసరాలు పంపిణీ చేయాలని బాధితులు వీరి దృష్టికి తీసుకొచ్చారు. ఈసందర్భంగా సీపీఎం జిల్లా నాయకుడు టి.కృష్ణమోహన్ మాట్లాడుతూ, ప్రభుత్వం అందజేస్తున్న నష్టపరిహారం పంటల పెట్టుబడికి సైతం రావడం లేదని, ప్రభుత్వం పంట నష్టపరిహారాన్ని రెట్టింపు చేసి అందజేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకు రూ.10 వేలు చొప్పున ప్రభుత్వం పంపిణీ చేయాలన్నారు. రైతులు రెండో పంట సాగు చేసుకునేందుకు అవసరమైన విత్తనాలను సబ్సిడీపై అందజేయడంతో పాటు, లంక గ్రామాలలో వరద నీరు బయటకు పోవడానికి మురుగు కాలువలు మరమ్మతులు చేయాలన్నారు. ముంపు వాసులకు మూడు నెలల పాటు ప్రభుత్వం నిత్యావసర సరకులు ఉచితంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ముంపు గ్రామాల పర్యటనలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జి.సుధాకర్, మండల కార్యదర్శి వేములపల్లి వెంకట్రామయ్య, నాయకులు పి.మనోజ్‌కుమార్, కె.రామస్వామి, బి.సుబ్బారావు, వి.సుమంత్ పాల్గొన్నారు.

దుర్గమ్మకు డాక్టర్ గణేష్ ప్రత్యేక పూజలు



రేపల్లె: దసరా నవరాత్రులలో భాగంగా మండలంలోని అడవి పాలెంలో ఏర్పాటు చేసిన దుర్గా దేవికి బుధవారం వైఎస్సార్ సీపీ రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఈవూరి గణేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కరుణా, కటాక్షాలకు గ్రామస్తులు పాత్రలు కావాలని ఆకాంక్షించారు.

సామాన్యుడి అందుబాటులో వస్తు సేవల పన్నులు
మంత్రి అనగాని సత్యప్రసాద్



ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, రైతులు

రేపల్లె: సామాన్య మానవుడి కొనుగోలు శక్తి పెంపొందించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వస్తువులు, సేవల పన్నులు తగ్గించటం ఊరట కల్పించినట్లేనని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జీఎస్టీ తగ్గింపుపై బుధవారం అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి వచ్చిన కొత్త జీఎస్టీ ధరలపై అవగాహన కలిగేలా వ్యాపారులు ధరల పట్టికలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. డ్వాక్రా మహిళలతో ఇంటింటి ప్రచారం నిర్వహించాలని సూచించారు. తొలుత పట్టణంలోని 24వ వార్డు నేతాజీనగర్‌లో పెన్షన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కాకర్ల సాంబశివరావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, నాయకులు అనగాని శివప్రసాద్, పంతాని మురళీధరరావు పాల్గొన్నారు.

జీఎస్టీపై అవగాహన ర్యాలీ

వేమూరు: జీఎస్టీపై అవగాహన ర్యాలీ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పాల్గొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ గొటిపాటి పూర్ణకుమారి, జొన్నలగడ్డ విజయబాబు, గాజులు వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ పి.రవి కుమార్, వ్యవసాయాధికారి జి.ప్రేమ సాగర్ పాల్గొన్నారు.

వ్యవసాయ పనిముట్లపై జీఎస్‌టీ తగ్గింపు

చెరుకుపల్లి: వ్యవసాయ పనిముట్లపై ప్రభుత్వం జీఎస్టీ తగ్గించినట్లు మండల వ్యవసాయ అధికారి ఎండీ ఫారుక్ తెలిపారు. మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో వ్యవసాయ యంత్రాల పరికరాలపై ప్రభుత్వం తగ్గించిన జీఎస్‌టీపై బుధవారం గ్రామ సభలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం ట్రాక్టర్, ట్రాక్టర్ పరికరాలు, వ్యవసాయ పనిముట్లతో ర్యాలీ నిర్వహించారు.

పింఛన్ల పంపిణీ

కర్లపాలెం: బుద్దాం గ్రామంలోఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీని డీపీఓ కేఎల్ ప్రభాకర్‌రావు పరిశీలించారు. డీపీఓ మాట్లాడుతూ పొలం పనులకు వెళ్ళే వారికి ఉదయం 6 గంటలకే పింఛను నగదు అందజేయాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఎంపీడీఓ ఎ.శ్రీనివాసరావు ఉన్నారు.

జాబ్‌చార్టు నిర్ణయించాలి

కర్లపాలెం: గ్రామ సచివాలయాల సిబ్బందికి జాబ్‌చార్ట్ నిర్ణయించి దాని ప్రకారమే పనులు చేయించాలని ఎంపీడీఓ ఎ.శ్రీనివాసరావుకు సచివాలయ ఉద్యోగులు బుధవారం వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం ఒక్కొక్క పథకానికి ఒక్కొక్క సర్వే చేయిస్తుందని అలా కాకుండా అన్ని పథకాలకు కలిపి ఒకే సర్వే చేయించాలని వినతిపత్రంలో కోరారు. గతంలో తొమ్మిది నెలల ఆలస్యంగా ప్రొబేషన్ డిక్లేర్ చేసినందున ఆకాలానికి కోల్పోయిన బకాయిలను చెల్లించాలని కోరారు.